# ''హాయ్, మూర్తీ !''

ఉలికి పడి పేక్షిలోంచి తలెత్తి చూశాను. ఎదురుగా సరస్వతి.

సరస్వతి అని గుర్తించగానే ఆశ్చర్యంతో, ఆనందంతో తల మునక లయ్యాను. 'సరస్వతి...సరస్వతి' అని నాలో నేను గొణుక్కున్నాను. కళ్ళైనా ఆర్పకుండా సరస్వతిని చూస్తూ కూర్చుండి పోయాను. నిమిషం. రెండు నిమిషాలు. మూడు నిమిషాలు. అలా నిమిషాలు దొర్లిపోతున్నాయి—నాకు తెలియకుండానే.

ఎన్నాళ్ళైంది సరస్వతిని చూసి! తిరిగి ఎన్నేళ్ళకు చూడగలుగుతున్నాను! అబ్బ! ఆనందంతో నాకు మాటలే రావడం లేదు.

సరస్వతి! ఓహ్! ఎంత అందగత్తె! పదేళ్ళ నాటి సరస్వతికీ, ఈ నాడు చూస్తున్న సరస్వతికీ తేడా ఏమీ కనిపించ లేదు నాకు. అదే ముక్కు. అవే చిలిపి కళ్ళు. అవే పెదవులు. అవును. సరస్వతి అప్పటికీ, ఇప్పటికీ ఏం మారలేదు.

కాదు. సరస్వతిలో ఏదో మార్పు. ఆ నాటి సరస్వతిలో లేని అందాలెన్నో ఈ నాడు సరస్వతిలో కనిపిస్తున్నాయి. కళ్ళలో వింత కాంతి. ముఖంలో మెరుపు. బుగ్గల నిండా కెంపులు. నవ్వితే సొట్టలు. ఆ వక్షం ఆ నాటికంటె మరి కాస్త ఉన్నతంగా, హుందాగా. నడుము మరి కాస్త చిక్కిపోయి ఆ కింద పిరుదులు. 'ఛీ ఛీ! నా ఆలోచనలకు నాకే సిగ్గు వేసింది. మొత్తానికి సర్వస్వతి అప్పటికంటె అందంగా ఉంది. అజంతా శిల్పలం లాగా వుంది. అజంతా శిల్పాన్ని నేను చూడలేదు కాని, అది సరస్వతి కంటె బాగుంటుందా అని సందేహంగా వుంది.

''ఏయ్! ఏమి టలా గుడ్లు తేల వేశావ్? నేను సరస్వతినే'' అంటూ కిటికీ మీద ఆనించి ఉన్న నా చేతి మీద చిన్న దెబ్బ వేసి నన్నీ లోకం లోకి తెచ్చింది. ఆలోచనల నుంచి తేరుకున్నాను. నా లోని ఇంగితం మేల్కొంది. వెంటనే మనస్సు వెనక్కు లాగింది. నా వదనం మ్లానమై పోయింది. తప్పు తెలుసుకున్నాను. సరస్వతి పరాయి ఆడది. మరొకని భార్య అన్న జ్ఞానం కలిగి చెయ్యి వెనక్కు తీసుకుంటూ—''బాగున్నావా, సరస్వతీ?'' అన్నాను.

''నిక్షేపంగా ఉన్నాను. మరి నువ్వో?'' అంది సరస్వతి హుషారుగా.

''నా కేం? బాగానే ఉన్నాను. ఎన్నాళ్ళకు కనిపించావ్? అవును, ఇక్కడున్నా వేమిటి? మీవారేరీ?'' అంటూ సరస్వతి భర్త కోసం అటూ ఇటూ చూశాను.

''ఆయన లేరులే. నే నొక్కదాన్నే'' అంది సరస్వతి.

''ఏమిటలా చిక్కిపోయావ్?'' అన్నాను నేను సరస్వతిని పై నుంచి కింద కు చూస్తూ.

''ఏమిటి నేను చిక్కి పోయానా? నీ కళ్ళ కలా కనిపిస్తున్నానా?'' అంటూ నవ్వింది సరస్వతి. బుగ్గలు సొట్టలు పడ్డాయి.

''ను వ్వక్కడ నిలుచునే ఉన్నావు. లోపలికి రాకూడదూ? రైలు కదలడాని కింకా టైముంది'' అన్నాను వాచీ చూసుకుంటూ.

సరస్వతి వెంటనే గబగబా డోర్ వద్దకు నడిచి కంపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించి నా సీటు కెదురుగా వచ్చి కూర్చుంది. కూర్చుంటూ—''ఇప్పుడు చెప్పు. ఎక్కడికీ ప్రయాణం?'' అంటూ కంపార్ట్‌మెంట్ కలయ జూచింది. మేమిద్దరం తప్ప ఇంకెవ్వరూ లేరు.

''ఆఫీసు పనిమీద ఒంగోలు వెళుతున్నాను. ను వ్వెక్కడికీ?'' అన్నాను సర్దుకుని కూర్చుంటూ.

''నెల్లూరు వెడదామని బయలుదేరాను. నువ్వు కనిపించావు. ఇహ నాకు అక్కడికి వెళ్ళాలనిపించటం లేదు. నీతోటే రావాలనిపిస్తూంది. రమ్మంటావా?'' అంటూ ఫక్కుమని నవ్వింది సరస్వతి.

''ఏయ్? ఏమిటి నువ్వు మాట్లాడేది?'' అన్నాను మందలింపు ధోరణిలో.

''అర్థం కాలేదా? ఇది అచ్చమైన తెలుగు.'' కిలకిల నవ్వింది సరస్వతి.

నేను నవ్వలేదు. అలాగే సీరియస్‌గా ఆమె ముఖం లోకి చూస్తూంటే సరస్వతే మళ్ళీ అడిగింది.

''పెళ్ళి చేసుకున్నావా? పిల్లలా? మీ శ్రీమతి ఎలా వుంటుంది?'' ఒకేసారి మూడు ప్రశ్నలు వేసింది.

నాకు కోపం వచ్చింది. కాని, కోపం ప్రదర్శించడం బొత్తిగా అర్థం లేని పని అనుకుని ఉడుక్కుంటూ ''ఊఁ'' అన్నాను.

సరస్వతి ఒక్క నిమిషం ఎదురు చూసింది, నే నింకా ఏం చెప్తానో అని. కానీ ఏమీ చెప్పక పోయేసరికి—''నేను మూడు ప్రశ్న లోయ్ అడిగింది. నువ్వు ఒక్క—'ఊఁ' మాత్రమే అన్నావు'' అని హెచ్చరించింది.

అవును. ఏం చెప్పాలి? ఎలా చెప్పాలి సరస్వతికి? నిజం తెలిస్తే సరస్వతి బాధ పడుతుందేమో?

సరస్వతి అడిగింది మళ్ళీ—''పిల్ల లెంతమంది అన్నావు?''

''నే నేమీ అనలేదు'' అన్నాను నవ్వుతూ.

''అబ్బ. చెప్పవోయ్'' అంటూ నా మోచేయి పొడిచింది.

''నీ కెంతమంది?'' అన్నాను నేను, సరస్వతి ప్రశ్నకు జవాబు చెప్పకుండానే.

''ఎదుటి వాళ్ళను గురించి ఆరా తియ్యడమే కాని, నీ గురించి అంతు పట్టివ్వని ఆ బుద్ధి ఇంకా పోలేదన్న మాట'' అంటూ బుంగమూతి పెట్టింది.

ఆ బుంగమూతి అంటే నాకు భలే ఇష్టం. పదేళ్ళ తరవాత కనిపించిన ఆ బుంగమూతిని అలవాటు ప్రకారం ముద్దాడడం కోసం నా పెదవులు తహతహ పడ్డాయి. కాని, అంతలోనే నాలుక కరచుకున్నాను.

''నా కింకా పిల్లలు పుట్టలేదు గాని, చెప్పు నీ కెంతమంది పిల్లలు?'' అంది సరస్వతి.

నేను నవ్వి, ''ఇంకా లేదు'' అన్నాను.

''ఏమిటీ? ఇంకాపిల్లలు లేరా? పెళ్ళయి ఎన్నేళ్ళు అయింది?'' అంది సరస్వతి ఆశ్చర్య పోతున్నట్టు.


సరస్వతి ఎందుకలా ఆశ్చర్యపోయిందో నా కర్థం కాలేదు. నా మౌనం చూసి నా వేపు అనుమానాస్పదంగా చూస్తూ, ''అసలు పెళ్ళయిందీ?'' అంటూ ఒక చాకు లాంటి మాట సూటిగా విసిరింది నా గుండె కు తగిలేలా.

కలుక్కుమన్నట్టయింది నాకు. కాని, అదేమీ పైకి కనిపించనీకుండా ''ఊఁ'' అన్నాను.


నా సమాధానం విని సరస్వతి ముఖం సంతోషంతో వెలిగి పోయింది. ''ఎప్పుడూ? నాకు చెప్పనే లేదే? పిలిస్తే పెళ్ళికివస్తాననా?'' అంది సరస్వతి, కంఠంలో నిష్ఠూరం ధ్వనింప జేస్తూ.

నేను నవ్వి ఊరుకున్నాను.

సరస్వతి మళ్ళీ -''మీ శ్రీమతి పేరేమిటి? ఎలా ఉంటుంది? బాగుంటుందా? చెప్పవూ? బాగానే ఉండి ఉంటుందిలే. బాగా లేకుంటే నువ్వెందుకు చేసుకుంటావు? అవును కానీ, నన్ను తప్ప మరెవ్వరినీ చేసుకోనని బడాయిలు పలుకుతుండే వాడివే! ఏమయ్యాయి ఆ శపథాలు?'' అంటూ నా తొడ గిల్లింది గట్టిగా.




మీ అబ్బాయి కాదయ్యా! డాక్టరుగారు ఫెయింటయారు!




# త్యాగం ఎవరిది?

—శుభ జ్యోత్స్న

చురుక్కుమంది ఒడ. సరస్వతి చెయ్యి పట్టుకున్నాను గట్టిగా. ఆశ్చర్యకు నా శరీరం పులకించింది. పదేళ్ళ క్రితం అనుభూతి! ఒక్కసారిగా నాలో యవ్వనం మేల్కొంది. కోరికలు బుసలు కొట్టాయి. ఏం చేస్తున్నానో నాకే తెలియదు. ఏమై పోతున్నానో తెలియదు. సరస్వతి చేయి... నా చేతిలో...నలిగి పోతూంది. సరస్వతి విడిపించుకోలేదు. చిరునవ్వు చిందిస్తూ, సిగ్గు పడుతూ నా కళ్ళలోకి ఓరగా చూడసాగింది.

అలా ఎంత సేపు గడిచిందో, స్పృహ లేదు. గార్డు విజిలు వేయడంతో ఉలిక్కి పడ్డాను. నే నున్న పరిస్థితి అర్థమై చప్పున సరస్వతి చెయ్యి వదిలేశాను. తడబడుతూ "సారీ సారీ. సరసూ" అంటూ తల వంచుకున్నాను.

"ఎందుకు సారీ?" అని సరస్వతి ఎదురు సీట్లోంచి లేచి నా పక్కన వచ్చి కూర్చుని, "ఎవరూ చూడలేదులే" అని అదోలా నవ్వింది.

క్షణం బిత్తర పోయాను సరస్వతి చొరవకు. ఈ చొరవ నాకు కొత్తదేమీ కాదు కాని, అది పదేళ్ళ క్రితం సంగతి. అప్పుడు 'సరస్వతి నాది. ఆమె సర్వస్వమూ నాది.' కాని, అదంతా నా భ్రాంతి అని తెలిసేసరికి సరస్వతి నాకు దూరమైంది. నాది అనుకున్న సరస్వతి మరొకరి దయిపోయింది. మళ్ళీ కనిపించలే దింతవరకూ. సరస్వతి పెళ్ళి తరవాత పదేళ్ళఅనంతరం ఇదే చూడడం. మనసులో ఎన్నెన్నో భావాలు. ఎంతో గుబులు. ఏవేవో కోరికలు. అన్నీ విప్పి సరస్వతి ముందు వెళ్ళబోసుకోవాలని ఆరాటంగా ఉంది. కాని, ఆ అర్హత నా కింక ఎక్కడిది? నా కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి సరస్వతికి నేను ఏమవుతానని? నా కేం అధికారముంది ఆమె నలా అడగడానికి?

సరస్వతి సర్దుకుని కూర్చుంటూ, "నీలో పెద్ద మార్పే వచ్చినట్లుందే?" అంటూ నా వేపు అదోలా చూసింది.

నేను చిన్నగా నవ్వి ఊరుకున్నాను. నా మౌనం చూసి సరస్వతి మళ్ళీ అడిగింది.

"నే నడిగిన ప్రశ్నకు ఒక్క సమాధానమూ చెప్పలేదు. మీ శ్రీమతి పేరు చెప్పనా?"

'చెప్పను' అన్నట్టు తల అడ్డం ఊపాను నవ్వుతూ.

"పోనీలే. దాచుకో" అంటూ మళ్ళీ మూతి ముడుచుకుంది సరస్వతి. ఆ మూతిని చూసి మళ్ళీ నాలో మృగం మేల్కొన సాగింది.

"అబ్బ. అలా మూతి ముడుచుకోకు" అన్నాను.

"ఏం? ముద్దెట్టుకోవాలనిపిస్తోందా?" అంది సరస్వతి చిలిపిగా చూస్తూ.

పదేళ్ళ క్రితం అయితే అంత పనీ చేసే వాడిని. ఆ బుంగ మూతిని చూస్తే చాలు ముద్దొచ్చేది.

కాని, ఈనాడు—ఇంత సూటిగా, నిస్సంకోచంగా మాట్లాడుతున్న సరస్వతిమీద ప్రప్రథమంగా అసహ్యం వేసింది. కోపంగా చూస్తూ —

"ఏయ్! ఏమి టా వాగుడు? ఇంతగా బరి తెగించా వేమిటీ? మీ ఆయన మీద నీకు బొత్తిగా భక్తి గౌరవాలున్నట్టు లేదే?" అన్నాను.

నా మాటలకు సరస్వతి పడిపడీ నవ్వింది. నివ్వెరపోతూ ఆమెవేపు చూడసాగాను. రైలు కూత వేసింది. ఇక కాసేపట్లో కదలబోతూంది. కాని, సరస్వతి కిదేం పట్టినట్టు లేదు. నేను గుర్తు చేశాను. "దిగు. దిగు. రైలు కదుల్తోంది" అన్నాను.

సరస్వతి దిగలేదు—"నేను నీతోటే వస్తున్నాను" అంది.

ఇంతకుముందు సరస్వతి ఇదేమాట అంటే, తమాషాకేమో అనుకున్నాను. కాని, ఇప్పుడు నిజంగానే అంటోందని తెలిసి కంగారు పడ్డాను.

"నువ్వా? నా వెంటనా? నేను ఆఫీసుపని మీద వెళ్తున్నాను. నువ్వెలా వస్తావు?" అన్నాను.

"ఏం వస్తే?" నిబ్బరంగా అంది సరస్వతి.

ఏం చెప్పాలో తెలియలేదు.

"మరోసారి కలుసుకుందాంలే. రైలు కదుల్తోంది. దిగేసెయ్" అన్నాను వేగిరపడుతూ.

"మరోసారే? ఎలా? ఎక్కడా?" అంది సరస్వతి.

క్షణం ఆలోచించాను-"తిరుగు ప్రయాణంలో. నేను ఎల్లుండి హౌరాలో వస్తాను. ఆ టైముకు నువ్విక్కడే వచ్చి వుండు. ఉంటావా?" అన్నాను.

సరస్వతి కూడా క్షణం ఆలోచించి, "నిజంగానా?" అంది.

"తప్పకుండా" అన్నాను నమ్మకంగా. సరస్వతితో ఒకటి రెండు గంటలైనా మాట్లాడాలని నాకూ ఉబలాటంగా వుంది. కాని, ఇప్పుడు వ్యవధి లేదు. రైలు కదులుతోంది.

"సరే. తప్పకుండా దిగాలి సుమా" అంది సరస్వతి లేస్తూ.

"తప్పకుండా" అని నే నంటూండగానే—సరస్వతి గబుక్కున నామీదికి వంగి నా చెంపమీద ముద్దు పెట్టుకుని, చెంగున లేడిపిల్లలా ఎగురుతూ రైల్లోంచి ప్లాట్ఫారం మీదకు దూకేసి నేను కూర్చున్న కిటికీ వద్దకు వచ్చి నిల్చుంది.


సరస్వతి చేసిన పనికి నివ్వెరపోతూ ఆమెవేపు చూశాను. ఇది నేను ఊహించని సంఘటన. ఎందు కిలా చేసింది సరస్వతి? ఇదంతా నామీద ప్రేమేనా? నన్నింకా మరచిపోలేదా సరస్వతి? మరచిపోక చేసేదేముంది? సరస్వతి పరాయి ఆడది. మరొకరి భార్య. ఆ సంగతి ఆమెకు తెలీదా? లేక నన్ను చూసిన ఆనందంలో ఎవరూ చూడలేదు కదా అని అనుకుంటూ చుట్టూ చూశాను. ఎవరి ధోరణిలో వా ళ్ళున్నారే గాని, మమ్మ ల్నెవరూ చూస్తున్నట్టు లేదు. తేలిగ్గా ఊపిరి విడిచాను.

రైలు భారంగా కదిలింది. సరస్వతి రైలుతో బాటు ప్లాట్ఫారంమీద నడచి వస్తోంది. రైలు వేగం హెచ్చేకొద్దీ ఆమె నడక వేగం కూడా హెచ్చిస్తూ వస్తూనే ఉంది.

"ఇక ఆగిపో" అన్నాను. సరస్వతి ఆగిపోతూ—"ఎల్లుండి...తప్పక" అంది.

సరస్వతి వేపు చూస్తూ చెయ్యి వూపసాగాను. సరస్వతి దూరమైపోతూంది. చెయ్యి వూపుతూ నిలుచుండిపోయింది. త్వరలోనే నేను దూరమైపోయాను. సరస్వతి కనిపించనంత దూరానికి నన్ను లాక్కుపోతూంది రైలు. కాని, సరస్వతి నా కళ్ళలోనే ఉంది. మనసు నిండా వుంది. కిలకిలా నవ్వుతూ ఉంది. ఎవరు దూరం చెయ్యగలరు సరస్వతిని నానుంచి?

చెంప తడుముకుంటుంటే చేత్తో తడుము కున్నాను. చల్లగా తగిలింది చేతికి. సరస్వతి... ముద్దు...గుండెలో ఏదో మంట రేగింది ఆ ముద్దు తలచుకుంటుంటే. సరస్వతి పక్కన వుండి వుంటే బాగుండుననిపించింది ఆ క్షణంలో. ఓహ్! సరస్వతి! ఏమి అందం సరస్వతిది! రోజు రోజుకూ నిత్యనూతనంగా దినదిన ప్రవర్ధమాన మవు

తున్నట్టుగా వుంది ఆ అందం. ఆ అందమే నన్ను వెర్రివాడిని చేసేసింది. అది ఇప్పటి మాట కాదు. పదేళ్ళ క్రిందటి మాట. అప్పుడు—

• • • •

సరస్వతిది మా ఊరే. మా వీధిలోనే వాళ్ళ ఇల్లు. ఇద్దరం ఒకే బళ్ళో చదువుకున్నాం. జట్టుగా కలిసి తిరిగాం. కలిసి పెరిగాం. కాలం తెచ్చిన మార్పు— సరస్వతి చదువు ఆగిపోయింది. నేను ఊరు వదిలి కాలేజీ చదువులకు పట్నం వెళ్ళిపోయాను. సరస్వతిని వదిలి వెళ్ళాక ఏమో పోగొట్టుకున్నట్టు, ఏదో లోపించినట్టు గుబులు గుబులుగా వుండేది. ఎప్పుడెప్పుడు ఊరు వెళ్దామా అనిపిస్తుండేది. ఆ గుబులు భరించలేక అర్థాంతరంగా ఊరెళ్తుండేవాడిని. నారాక ఇంట్లో అందరికీ ఆశ్చర్యం కలిగించేది. వచ్చిన కారణం అడిగేవారు. ఏదో బుకాయించే వాడిని. సరస్వతి ఇంటికి పరుగెత్తుకెళ్ళే వాడిని. సరస్వతిని చూసిందాకా మనసు స్తిమిత పడేది కాదు.

మా ఊళ్ళోనే పద్మ అని మరో పిల్ల ఉండేది. పద్మకూడా చిన్నప్పుడు మాతోబాటు చదువుకుంది. సరస్వతిలాగే ఆ పిల్లకూ చదువాగిపోయింది. త్వరలోనే పెళ్ళికూడా అయిపోయింది. ఆ పిల్ల మొగుడు ఇంకా చదువుకుంటూ ఉండడంతో పద్మ పుట్టింట్లోనే ఉండిపోయింది. వాళ్ళ కో అరటితోట ఉండేది. సరస్వతి పద్మ ఇంటికి వెళ్ళివస్తానని చెప్పేసి నా దగ్గరకు వచ్చేసేది. ఇద్దరమూ పద్మా వాళ్ళ అరటి తోటలో కలుసుకుంటూ ఉండే వాళ్ళం. ఆ సంగతి పద్మకు కూడా తెలుసు. ఆ మాటకొస్తే పద్మ మూలంగానే సరస్వతికీ, నాకూ విడదీయరానంత బంధం ఏర్పడింది. మొదట్లో ఒకటి, రెండు సార్లు పద్మ సహకారంతో కలుసుకోవడం వల్ల భయం పోయి సరస్వతి, నేనూ స్వేచ్ఛా విహంగాల్లా రోజూ కలుసుకుంటూండే వాళ్ళం. సరస్వతిని విడిచి కాలేజీకి వెళ్ళిపోవాలంటే ఎందుకో ఏడుపు వచ్చేది. సరస్వతిని నేను ప్రేమిస్తున్నాననీ, ఆమెను విడిచి ఉండలేననీ తెలుసుకున్నాను. సరస్వతి కూడా అంతే. రేపే నా ప్రయాణం అని తెలిసినప్పుడు సరస్వతి నన్ను కావలించుకుని ఏడ్చేది. నాకూ దుఃఖం ఆగేది కాదు. నేను సరస్వతిని ఓదార్చేవాడిని.

అప్పుడు నేను ఎమ్. ఎ. ఫైనల్‌కు వచ్చాను. సెలవుల్లో రెక్కలు కట్టుకొని మా ఊరెళ్ళాను. అప్పటికి మూడు నెలలైంది, సరస్వతిని వదిలి వెళ్ళి. ఊరు చేరే కొద్దీ ఉత్సాహం నాలో ఉరకలు వేసింది. సరస్వతిని చూడగలిగే సమయం ఆసన్నమయ్యే కొద్దీ నా ఆనందం అవధులు దాట సాగింది.

కాని, ఊరు చేరుకోగానే విన్న వార్త తలమీద అశనిపాతంలా తగిలింది.ఆ వార్త వినికూడా నా ప్రాణాలెలానిలిచాయో, ఎందుకు నిలిచాయో! అంతవరకూ ఉరకలు వేసిన ఉత్సాహం చల్లారిపోయింది. ఆనంద శిఖరపుటంచుల నుండి పాతాళానికి విసిరివేయబడ్డాను.

సరస్వతి అపరాధినిలా తల వంచుకుని మవునంగా నిల్చుంది.

''ఇది నిజమా?'' అన్నాను నేనే చివరికి.

సరస్వతిలో చలనం లేదు.

సరస్వతి భుజాలు పట్టుకొని కుదుపుతూ—

''చెప్పు. ఎందు కిలా జరిగింది? నువ్వెందుకు జరగనిచ్చా విలా?'' అన్నాను.

సరస్వతి మెల్లగా కళ్ళెత్తి నా ముఖంలోకి చూసింది. చూడలేక అంతలోనే కళ్ళు దించుకుంది మళ్ళీ.

''నిన్నే. మాట్లాడవేం?'' అని గద్దించాను.

అప్పటికీ సరస్వతి మాట్లాడలేదు.

నాలో సహనం బొత్తిగా నశించింది. సరస్వతి మవునాన్ని భరించలేకపోయాను. ఒక్క ఉదుటున సరస్వతిని దగ్గరకు లాక్కుని కౌగిలిలో నలిపివేస్తూ— ''ఊహూ. ఇది జరగటానికి వీల్లేదు. నేనిలా జరగనివ్వను. నిన్ను వదలలేను. ఎవ డడ్డమొస్తాడో చూస్తాను'' అని అరిచాను.

సరస్వతి చిన్న పిల్లలా బావురుమంటూ కూలబడింది. మోకాళ్ళ మధ్య తల ఇరికించుకుని వెక్కిళ్ళు పెట్టసాగింది. ''ఇప్పు డేడుస్తావేం? ఇంతా చేసి'' అన్నాను.

సరస్వతి నా కాళ్ళు చుట్టేసి—''నన్ను చంపెయ్-చంపేసెయ్'' అంది వెక్కిళ్ళ మధ్య.

పక్కనే కూర్చుని సరస్వతిని ఒడిలోకి తీసుకున్నాను. ఆమె నా గుండెపై వాలిపోయింది.

''అస లేమిటి నీ ఉద్దేశం? ఈ పెళ్ళి కెందు కంగీకరించావు, చెప్పు?'' అన్నాను ఆమె చుబుకాన్ని పట్టి నావేపు తిప్పుకుంటూ.

చాలాసేపటికి అంది సరస్వతి ''మరేం చేయను?''

''ఏట్లో దూకి చావలేక పోయావ్?'' అసహనంగా అరిచాను.

సరస్వతి దుఃఖం మళ్ళీ ఎక్కువైంది.

''ఇప్పు డేడిచి లాభ మేమిటి? నేనొక్క టడుగుతాను. సరేనంటావా?'' అన్నాను సరస్వతి కన్నీరు తుడుస్తూ.

నా ముఖంలోకి చూసింది సరస్వతి ప్రశ్నార్థకంగా.

''నువ్వు లేకుండా నేను బ్రతకలేను. ఈ రాత్రికి రాత్రే మనం ఎక్కడైనా వెళ్ళిపోదాం'' అన్నాను.

అంత దుఃఖంలోనూ సరస్వతి నవ్వింది నా మాటలకు.

''ఇది నవ్వులాట కాదు. నేను సీరియస్‌గా చెపుతున్నాను. నీకు ధైర్యముంటే నేను చెప్పినట్టు చెయ్యి. లేదా, ఈ పెళ్ళి నా కిష్టం లేదని చెప్పేసెయి. నన్ను చేసుకుంటానని మీ అమ్మనూ, నాన్ననూ అడుగు. ఎందరినైనా సరే ఎదిరిద్దాం. ఏం?'' అన్నాను ఆవేశంగా.

సరస్వతి విస్మయంగా, భయంగా నావేపు చూసింది. తరవాత తల అడ్డంగా ఊపుతూ— ''అది నా వల్ల కాదు'' అంది.

''అయితే, మొదట చెప్పిందే మార్గం. మనం లేచిపోదాం'' అన్నాను.

నా స్వరంలోని దృఢత్వాన్ని గుర్తించి సరస్వతి భీతహరిణలా బెదురు బెదురుగా చూసింది నా కళ్ళలోకి. నా కళ్ళలో ఆమె కేం కనిపించిందో గాని, తనూ సీరియస్ అయిపోయి—''నేను రాను'' అంది నిశ్చయంగా.

షాక్ తిన్నవాడిలా సరస్వతిని చటుక్కున వది




కండ్లకలక మంటలు
పిసికట్లుటు అంటుకోవుట
మె. కండ్లజబ్బులకు
ఐకోల్డ్ లోషన్
Manufacturers
THE EYE COLD LOTION DEPOT
P.B. NO 2 PRODDATUR Andhra Pradesh

డా. పి.వి.కె.రావ్, B.A.

సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్- వైద్యాచార్య)
వివాహము వారిండా వేయ నవసరము లేదు మరభ్యాస మలవలన కలిగిన నరముల బలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్సు పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ...
రావూస్ క్లినిక్,
బి.బి.రోడ్, తెనాలి. ఫోన్: 700.

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★100% పాలియస్టర్ చీరలు
★ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రెస్ మెటీరియల్సు, ఒక రూపాయలన్ను
★స్కూలు యూని ఫారంలు...వగైరాలకు
విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
ఒ.డి. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట...... విజయవాడ-2

మీకుపయోగించేది
ఇంట్లో ఎవరికే రోగం వచ్చినా కంగారు పడేపనిలేదు. ఐదురకాల ప్రఖ్యాత వైద్యులు ప్రతి రోగానికి, రోగలక్షణాలు, వాటి నివారణకు ఇంగ్లీషు, ఆయుర్వేద, ప్రకృతి, యూనాని, హోమియో మందులు, "ఐదువైద్య విధానాలు" అనే తెలుగు పుస్తకంలో అందరికీ తెలిసేలా వ్రాశారు. అన్ని షాపుల్లో దొరికే మందులే. 427 రోగాలు బనయము చేసుకొనే మార్గాలున్నాయి. వెలరూ. 16. పోస్టు ఖర్చులదనం. దేశసేవ ప్రచురణలు, 5/3 ఆర్‌టి. పంజాగుట్టకాలని, హైదరాబాదు-4 కు, మీకో పుస్తకం వి.పి. పోస్టులో పంపుమని వెంటనే వ్రాయండి.

లేశాను. "ఏమిటి నీ ఉద్దేశం" అన్నాను.


"ఇందులో ఉద్దేశ మేముంది, మూర్తీ! నువ్వు ముందూ, వెనకా ఆలోచించటం లేదు. అందుకే ఇలా మాట్లాడుతున్నావు" అంది సరస్వతి.

"అంటే? నీ మాటలు నా కర్థం కావడం లేదు. నీ మనసూ, శరీరమూ ఇన్నాళ్ళూ నా కర్పించి ఇప్పుడు మరొకరి కిస్తావా? ఇందుకు నీ మనసెలా అంగీకరిస్తూంది?" అన్నాను.

సరస్వతి మాట్లాడలేదు. నేనే మళ్ళీ అన్నాను: "నా మనసును నువ్వు లాగేసుకున్నావు. దాన్ని మరొకరి కివ్వలేను, సరస్వతీ! నీ మనసు నాది. నీ శరీరం నాది. ఇంకొకరికి వీటిమీద హక్కు, అధికారం లేవు. ఉండటానికి వీల్లేదు—దీని కేమంటావు, చెప్పు"

కొంతసేపటికి సరస్వతి గొంతు పెగుల్చుకుని అంది : "నేను ఆడదాన్ని. అశక్తురాలిని. తల్లీ, తండ్రీ చాటు పిల్లని. నీలాగా నేను మాట్లాడ

నిన్ను విడిచి ఉండలేనని నాకూ తెలుసు. కాని ఏం చేయమంటావు? దీనికి పరిష్కారం...? ఊహూఁ. అంత ధైర్యం నాకు లేదు. ఒక్క వూరివాళ్ళం. పక్క పక్క ఇళ్ళవాళ్ళం. చాలాకాలంగా మన కుటుంబాల మధ్యా ఏ పొరపొచ్చమూ లేదు. ఆ స్నేహం కలకాలం వర్ధిల్లాలనీ, ఆ సఖ్యం స్థిరంగా వుండిపోవాలనీ నా ఆకాంక్ష. కాని, నువ్వు చెప్పినట్లు చేస్తే...? మనం లేచిపోతే...? ఇద్దరి తరఫు పెద్దలకూ, వంశాలకూ ఎంత అప్రతిష్ఠ. ఎంత తలవంపులు. దానితో ఎన్ని కక్షలు, ఎంత విరోధం! నే నూహించలేను. వద్దు. ఆ భయంకర దృశ్యం రూపం దాల్చడానికి నే నంగీకరించను. నేను చెప్పిన దాంట్లో అసంబద్ధమున్నట్లు నే ననుకోవటం లేదు. నాకు తెలిసింది నేను చెప్పాను. దీన్నిబట్టి ఆలోచించు. ఆవేశంలో తొందరపడవద్దు. నే నన్న దాంట్లో నిజానిజాలు దీర్ఘంగా ఆలోచించు" అంది సరస్వతి.




లేను. నువ్వంటున్నది అంత తేలికైన పని అనుకుంటున్నావా, మూర్తీ?"

కోపంలో నాకు ఒళ్ళు తెలియలేదు. బాధతో కూడిన కోపంతో సరస్వతిని నిందించాను. "ఏమిటే? నువ్వు అబలవా? తల్లీ, తండ్రీ చాటు పిల్లవా? ఈ సంగతి ఇప్పుడే తెలిసొచ్చిందా నీకు? నా మనసు దోచుకున్నప్పుడు తెలియలేదా నువ్వు తల్లి చాటు పిల్లవనీ? పెద్ద తెలివిగలదానిలాగా మాట్లాడుతున్నావే!"

"నిజమే. నాకు తెలివి లేదు. నీ స్పర్శలో వివశురాలినై పోయాను. ఏం జరిగిందో నాకు తెలియదు. నేనేం చేశానో ఆలోచించ లేదు. నీకు అడ్డు చెప్పడానికి కూడా నేను అశక్తురాలి నయ్యాను. అయినా, అందుకు నే నిప్పుడు బాధ పడటం లేదు. ఇన్నాళ్ళూ మనం తెలిసో, తెలియకో ఏదో చేశాం. అది తప్పో, ఒప్పో ఇప్పు డనవసరం.

వింటూ ఉండిపోయాను. సరస్వతి చెప్పింది నిజంగా ఎంతవరకు సాధ్యం? సరస్వతి లేకుండా ముందున్న జీవితాన్ని గడపడం నాకు సాధ్యమా? సరస్వతి ఈ పెళ్ళి చేసుకుని, నన్ను మరిచిపోయి, తన భర్తతో సుఖపడగలదా? నేను మరొక స్త్రీకి నా మనసును పంచి ఇవ్వగలనా? అన్నీ ప్రశ్నలే. అన్నీ సమస్యలే. జవాబులు అందించే స్థితిలో లేదు నా మెదడు. సరస్వతిని వదిలేస్తూ అన్నాను: "నా దొక్క కోరిక, సరసూ. బహుశా ఇదే చివరి కోరిక."

సరస్వతి నా కళ్ళలోకి బాధగా చూసింది. నా చేయి పట్టుకుని నొక్కుతూ — "చెప్పు, మూర్తీ" అంది.

"రే పొక్కసారి వీలు చేసుకుని నన్ను కలుసు కోగలవా?" అన్నాను.

"అలాగే" అని తల వూపింది సరస్వతి.

ఆ రోజుకు ఇద్దరమూ విడిపోయాము.

నేను ఇంటికి వెళ్ళేటప్పటికి నాన్నగారు వాలు కుర్చీలో పడుకుని పేపరు చదువుకుంటున్నారు. దగ్గరగా వెళ్ళి నిల్చున్నాను. ఎలా మొదలెట్టాలో తెలియక తచ్చాడసాగాను. నాన్నగారు సూక్ష్మగ్రాహి. నా అంతరంగం పసిగట్టి—"ఏమిటి?" అని అడిగారు.

చెప్పటానికి తడబడ్డాను.

ఆయన అదీ గుర్తించారు. "ఇలా తడబడే వాళ్ళు కోరికలు, ఆశలలాంటివి పెంచుకో కూడదు. ఒక నిర్ణయానికి వచ్చాక మరి తట పటాయించకూడదు. ఏమిటో సంగతి, చెప్పు?" అన్నారు.

ఆయ నెప్పుడూ కోపగించుకోవడం నేను చూడ లేదు. అయినా, ఆయనవద్ద నాకు భయంగానే ఉంటుంది. అది భయమో, భక్తో ఇదమిత్థంగా చెప్పలేను.

"అలా కూర్చో" అన్నారు నాన్న మళ్ళీ.

కూర్చున్నాను. పేపరు మడిచి "ఇక చెప్పు" అన్నట్టు చూశారు నాన్నగారు.

కంఠం సవరించుకుని చెప్పాను: "నేను ఒక పని చేశాను. బుద్ధిపూర్వకంగా చెయ్యలేదు. నాకు తెలియకుండానే జరిగిపోయింది. అది తప్పో, ఒప్పో నేను ఆలోచించలేదు. ఇప్పుడు మీ సలహా కావలసి వచ్చింది. మీరు కాదంటే మానేస్తాను. ప్రోత్సహిస్తే ప్రొసీడ్ అవుతాను."

ఒక్క నిమిషం ఆలోచించారు నాన్నగారు. తర వాత అర్థమైనవారిలాగా కళ్ళు మూసుకుని నిబ్బరంగా అన్నారు: "ఇహ చెప్పనక్కర్లేదు. ఎవరా అమ్మాయి?"

దిగ్భ్రాంతి చెందాను. నా అంతరంగంలోని అలజడిని ఎలా గుర్తించగలిగా రీయన? నాన్నగారి మేధాశక్తికి జోహార్లర్పించాను. ఆయన మాటకు మొదట కంగారుపడినా మెల్లగా గొణిగాను—"సరస్వతి."

నాన్నగారు ఉలిక్కిపడి కళ్ళు తెరిచి నావేపు నిశితంగాచూసి—"ఏ సరస్వతి?" అన్నారు.

"రఘుపతి గా రమ్మాయి" అన్నాను.

దిగ్గున లేచి కూచున్నారు నాన్న. "నీకు మతిగాని చలించిందా?" అన్నారు.

నేను మవునంగా తల వంచుకున్నాను.

"ఆ అమ్మాయికి వచ్చే శుక్రవారమే పెళ్ళి" అన్నారు నాన్న మళ్ళీ.

"తెలుసు. అందుకే వచ్చాను మీ సలహాకోసం" అన్నాను నేను.

నాన్నగారు వెనక్కు వాలుతూ—"కాస్త వివ రంగా చెప్పు" అన్నారు.

"ఆ అమ్మాయి లేకుండా...వూహూఁ...ఆ వూహే భరించలేను" అన్నాను.

నాన్నగారు గంభీరంగా ఉండిపోయారు చాలా సేపు. నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ ఇలా అన్నారు: "ఆ అమ్మాయికి నువ్వంటే ఇష్టమేనా?"

"ఇది అర్థం లేని ప్రశ్న" అన్నాను నేను.

మళ్ళీ మవునం రాజ్యం చేసింది. కొంతసేపటికి ఆయనే అన్నారు: "జీవితంలో జాగ్రత్తగా అడుగు వెయ్యవలసిన చోట కాలు జారి తప్పటడుగు వేశావు.

18—3—81

నువ్వు ఓడిపోయావు. అసలు ఇది ఎంత కాలంగా జరుగుతోంది?''

జరిగిందంతా పొసుగంట చెప్పాను. అక్షరం పొల్లుపోకుండా ఉన్నది ఉన్నట్టు, జరిగింది జరిగినట్లు చెప్పాను. సరస్వతికి తప్ప మరొక స్త్రీకి నా హృదయంలో స్థానం లేదనీ, ఆమెతో నా పెళ్ళి జరక్కపోతే ఇక ఈ జన్మకు నాకు పెళ్ళి యోగం లేదనీ ఖచ్చితంగా చెప్పాను. నా నిర్ణయాన్నీ, దృఢత్వాన్నీ చూసి నాన్నగారు అవాక్కయిపోయారు కొంతసేపు. నేను వూహించని విధంగా చాలా ప్రశ్నలు వేశారు. చివరకు నాన్నగారు నా దారికి వస్తూ అవతలివాళ్ళు అంగీకరిస్తే తనకు అభ్యంతరం లేదనీ, అయితే, ఇప్పుడు సరస్వతి పెళ్ళి నిశ్చయమై పోయింది కాబట్టి తను చెయ్యగలిగిందేమీ లేదనీ చెప్పారు. నేను ఆయన నడిగిన విధంగానే సరస్వతి కూడా వాళ్ళ తలిదండ్రుల్ని అంగీకరింపజేసుకోవడం మినహా మరో దారి లేదన్నారు.

మరునటి రోజు సరస్వతి మాట తప్పకుండా తోటలోకి వచ్చి నన్ను కలుసుకుంది. మా ఇంట్లో అభ్యంతరం తొలగిపోయిన సంగతి చెప్పి—''ఇక మీ అమ్మా, నాన్నగార్లను నువ్వు సరేననిపించు, సరసా'' అని ప్రాధేయపూర్వకంగా అన్నాను.

సరస్వతి తల అడ్డంగా వూపుతూ—''మా అమ్మా, నాన్నలను ఒప్పించడంకంటె నీతో లేచి రమ్మన్నావే– అదే సులభం, మూర్తీ! కాని, ఇంకొక్క రోజు ముందయినా అంత పనీ చెయ్యడానికి ప్రయత్నించి ఉండేదాన్నేమో. కాని, ఇప్పుడు చెయ్యి దాటిపోయింది. ఇప్పుడు నే నేమీ చెయ్యలేను మూర్తీ! నన్ను క్షమించు. ఇలా అంటున్నానని నువ్వు బాధపడకు. ప్లీజు. నన్ను మరిచిపో. నువ్వు పెద్ద ఆఫీసరువై, చక్కటి అమ్మాయిని చూసి పెళ్ళి చేసుకో. ఇంక నాకు సెలవిస్తే .....వెళ్ళిపోతాను. నన్ను ఆశీర్వదించు, మూర్తీ'' అంటూ చేతులు జోడించింది. నేను చూస్తూండగానే సరస్వతి కళ్ళనుంచి నీరు జలజలా బుగ్గలమీదుగా క్రిందకు జారింది.

ఏం చెప్పాలో, ఏం చేయాలో నాకు తోచలేదు. చూస్తూ చూస్తూ సరస్వతిని జారవిడుచుకోవటానికి నా మనసు అంగీకరించలేదు. కాని, సరస్వతి ధోరణి చూస్తూంటే అంతకంటే చెయ్యగలిగిందీ లేదు. అచేతనంగా నిలుచున్న నన్ను సమీపించి సరస్వతి తన చేతులతో నన్ను చుట్టేసి—''మూర్తీ! నన్ను క్షమించాననీ, జరిగిన దానికి బాధపడననీ చెప్పు. నేను రాక్షసిని. నీ మనసు గాయపరిచాను. నువ్విలా బాధపడిపోతూంటే నేను చూడలేను. నాకు సుఖముండదు. సంతోషముండదు. నేను సుఖంగా, సంతోషంగా ఉండాలని నువ్వు కోరుకుంటున్నట్లయితే నువ్వేం బాధపడననీ, మంచిఅమ్మాయిని పెళ్ళి చేసుకుంటాననీ నాకు మాట ఇవ్వు మూర్తీ'' అంటూ తన ముఖాన్ని గుండెపై చేర్చింది సరస్వతి.

నా ప్రయత్నం ఇక ఫలించదని తెలుసుకున్నాక సరస్వతి కోరిక తీర్చక తప్పలేదు నాకు. ఆమె

వైద్య విజ్ఞానం

# ఉపసంహారణ

గర్భం రాకుండా అరికట్టే సహజ పద్ధతులలో మొదటిది ఉపసంహారణ పద్ధతి. దీనిని 'కోయిటస్ ఇంటరప్టస్' అంటారు.

సంభోగ సమయంలో పురుషుడు తన వీర్యాన్ని భగంలో పడకుండా పురుషాంగాన్ని బయటికి లాగివేస్తే సంతాన నిరోధం సాధించవచ్చు అనే విషయం అనాది నుంచి మానవజాతికి తెలిసిందే. హిబ్రూ ఆచారానుగుణంగా ఓనాన్ అనే వ్యక్తి తన అన్నగారి మరణానంతరం ఆయన భార్యను వివాహమాడి, ఆమెకు సంతానం కలగకుండా ఉండటానికి ఈ పద్ధతిని అవలంబించినట్లు బైబిలు సూచిస్తున్నది. నాటి నుంచి నేటి వరకు అనేకులు ఈ పద్ధతిని అవలంబిస్తూనే ఉన్నారు.

ఈ పద్ధతి మంచి చెడ్డలు ఏమి టంటారు? ఈ పద్ధతికి ఒకే ఒక్క సుగుణం ఉంది. దీనికి ఏ విధమైన సామగ్రి కానీ, పరికరాలు కానీ, ప్రత్యేక సన్నాహాలు కానీ అవసరం లేదు. ఇది పాటిస్తున్నట్లు మూడవ వ్యక్తికి తెలిసే అవకాశం లేదు. దీనికి ఖర్చు ఏమీ లేదు.

ఉపసంహారణ పద్ధతి ఎంతవరకూ విశ్వసనీయమైనది? నిజానికి ఇది ఎల్లప్పుడూ తప్పకుండా సంతాన నిరోధానికి తోడ్పడే పద్ధతి కాదు. ఇది విశ్వసనీయం కాక పోవటానికి కారణం ఏమిటంటే, సరిగ్గా ఇంద్రియం ఎప్పుడు విడుదల అవుతుందో వూహించటం కష్టం. అంగాన్ని బయటికి తీసే లోగా రేతస్సు కణాలు ఒకటి, రెండు లోపల పడినా గర్భోత్పత్తికి అవకాశం చిక్కుతుంది. అదీకాక సురతారంభ సమయంలో పురుషాంగంలో ఉత్పత్తి అయే ద్రవ పదార్థంలో కూడా ఒక్కొక్కప్పుడు కొన్ని పురుష కణాలు ఉండవచ్చు. ఈ విధంగా కూడా కోరిన ఫలితం లభించక పోవచ్చు.


ఈ పద్ధతి అవిశ్వసనీయమైనదే కాకుండా ఆరోగ్య రీత్యా కూడా అసంతృప్తి కరమైనదే. ఇది శారీరకం గానూ, మానసికంగానూ కూడా అవాంఛితమైన పరిణామాలకు దారి తీయవచ్చు. ఈ పద్ధతి పాటించాలంటే పురుషుడికి ఎంతో ఆత్మ నిగ్రహం ఉండాలి. సంపూర్ణమైన సంతృప్తి కలిగే లోపలే సురత విఘ్నం కలిగినందువల్ల ఆలుమగల లైంగిక జీవితంలో పరిపూర్ణత లేక, తీరని కోరిక మిగిలిపోతుంది. ఉపసంహారణకు పూర్వమే ఉద్రేకాన్ని పొందకపోతే లైంగిక సంతృప్తి కోసం పురుషులకు అదనంగా హస్త ప్రయోగం అవసరం కావచ్చు. వీర్యం విడుదల అయే లోపల అంగాన్ని బయటకు తీయగలమో, లేదో అనే భయాందోళనలతో నిండిపోతుంది ఈ 'సుఖ' సమయం. అలవాటుగా ఈ ప్రక్రియనే ఉపయోగించే దంపతులకు మనోదార్ఢ్యం తగ్గవచ్చు. అంతేకాకుండా లైంగిక వాంఛా, లైంగిక శక్తి తగ్గటం కూడా సంభవించవచ్చు.

ఈ పద్ధతిని ఎప్పుడో ఒకసారి అరుదుగా ఉపయోగిస్తే హానికరంగా పరిణమించదు. కాని, ఇదే అలవాటుగా అవలంబించటం ఆరోగ్యానికి భంగకరం కావచ్చు.

మూత్రరోగాలూ, స్త్రీ జననేంద్రియ రోగాలూ, నరాల బలహీనతా, మానసిక రోగాలూ వగైరా అనేక తరహాల జాడ్యాలకు ఈ పద్ధతి కారణం అని కొందరు ఆపాదించినా, కారణ కార్య సంబంధాలు రూఢి కాలేదు. చాలామంది దంపతులు ఏ దుష్ఫలితాలూ లేకుండా ఏళ్ళ తరబడి ఈ పద్ధతిని కొనసాగిస్తున్నారంటే నమ్మండి!

గుణదోషాలు ఇలా ఉన్నా, ఇది విశ్వసనీయమైన పద్ధతి కాదు. కాబట్టి నమ్మదగిన పద్ధతులనేఅవలంబించటం శ్రేయస్కరం కదా?

-డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి



ముఖాన్ని పట్టి ముఖం నా వేపు తిప్పుకుని ఆ చెంపమీది కన్నీటిని తుడుస్తూ—"నువ్వు సుఖంగా వుండటంకంటే నేను కోరుకునేది ఏముంది, సరస్వతి! నీ కోసం, నీ సంతృప్తి కోసం. ఏమైనా చేస్తాను. ఎంత త్యాగమైనా చేస్తాను. ఆ త్యాగంలో ఒక భాగంగా నిన్నే వదులుకుంటున్నాను. అందుకు నేను... నేను బాధ పడనులే. నువ్వు నూరేళ్ళు సుఖ సంతోషాలతో జీవించాలి" అని సరస్వతిని గట్టిగా హృదయానికి హత్తుకుని, ఆమె పెదవులను గాఢంగా ముద్దుపెట్టుకుని వదిలేశాను. సరస్వతి నన్ను వీడి వెళ్ళలేక తిరిగి తిరిగి చూస్తూ వెళ్ళిపోయింది. నా కళ్ళ ఎదుటే సరస్వతి పెళ్ళి జరిగిపోయింది. పెళ్ళికొడుకు బాగానే ఉన్నాడు. ఇంజనీరు. సరస్వతి నాకు శాశ్వతంగా దూరమైపోయింది. ఇక ఆ వూర్లో వుండలేక సరస్వతితోకూడా చెప్పకుండా కాలేజీకి వెళ్ళిపోయాను. మళ్ళీ ఇంతవరకూ సరస్వతిని నేను చూడలేదు. ఈ రోజు తలవని తలంపుగా ఇక్కడ—ఈ విధంగా—తారసపడింది. పదేళ్ళ తరవాత కనిపించిన సరస్వతిని ఎన్నో అడగాలని వుంది. కానీ, ఏమీ అడగలేకపోయాను. అయిదు నిమిషాలకంటే ఎక్కువసేపు మాట్లాడే వ్యవధి లేకపోయింది. ఎల్లుండి తిరుగు ప్రయాణంలోనైనా తప్పకుండా సరస్వతిని కలుసుకోవాలి.

• • • •

సరస్వతి ఇచ్చిన మాట ఎప్పుడూ తప్పలేదు. ఈనాడు కూడా తప్పలేదు. చెప్పినట్టుగానే ప్లాట్ ఫారంమీద ఎదురుచూస్తూ నిల్చుని వుంది. రైలు ప్లాట్ ఫారం పక్కగా వెళ్తూంటే ప్రతి కంపార్టుమెంటునూ నిశితంగా పరికిస్తూంది—నా కోసం. దూరంనుంచే నే నిది గమనించాను. రైలు ఆగగానే దిగేశాను బ్రీఫ్ కేసుతో. సరస్వతి దూరంనుంచే నన్ను చూసి పరుగెత్తుకుంటూ వచ్చింది. నన్ను చూడగానే ఆమె ముఖంలో వేయి జ్యోతులు వెలిగాయి. నా చెయ్యి పుచ్చుకుని దారి తీసింది. స్టేషన్ దాటి బయటకు వచ్చాం.

"ఇల్లెంత దూరం? దగ్గరేనా? లేక టాక్సీ తీసుకుందామా?" అన్నాను.

"అబ్బే—దగ్గరే. సరదాగా నడిచిపోదాం రా" అంటూ ముందు నడిచింది. నేను కర్ఛీఫ్ తో ముఖం తుడుచుకుని ఎదురుగా వున్న కాంటీన్ వేపు నడిచాను. ఇద్దరం కాఫీ తాగి మళ్ళీ నడక సాగించాం.

సరస్వతి మొదలెట్టింది—"మాట నిలబెట్టుకున్నావు, మూర్తీ. థాంక్స్" అంది.

"అవును. ఆమాటే నేను అనాలనుకుంటున్నాను" అన్నాను. సరస్వతి నా వేపు చూసి నవ్వింది. నేను చూపులుకలిపి నవ్వాను.

"ఊఁ. సరేగాని, మీ ఆయనకు ఈ వూర్లోనే ఉద్యోగమా? ఎన్నాళ్ళనుంచి ఉంటున్నారు?" అన్నాను.

సరస్వతి నా రెండు ప్రశ్నలకూ ఒకే జవాబు చెప్పింది—"పదేళ్ళనుంచి" అని.

"వాట్? పదేళ్ళనుంచీనా? పదేళ్ళనుంచీ మీ ఆయనకు ట్రాన్స్ఫరే లేదా? అదృష్టవంతుడు... అవున్లే. నిన్ను చేసుకున్నవాడు అదృష్టవంతుడు కాకుండా పోతాడా? అన్నట్టు—మీవారి జీతమెంత?" అన్నాను.

"తెలిసి కూడా అడుగుతావేం?" అంది సరస్వతి చిలిపిగా చూస్తూ.

"నాకేం తెలుసు? నువ్వెప్పుడైనా చెప్పావా?" అన్నాను విస్మయంతో.

"అది కాదోయ్. ఆడవారి వయసూ, మగవారి జీతమూ అడగకూడదని తెలిసికూడా ఆ ప్రశ్న అడగవచ్చునా అని!" అంటూ కిలకిలా నవ్వింది సరస్వతి.

"ఓ! అదా! మాటలు బాగానే నేర్చావే" అంటూ నేనూ శ్రుతికలిపాను సరస్వతి నవ్వుతో. "అయితే, చెప్పనన్న మాట" అన్నాను.

"ఏం! నువ్వు చెప్పనప్పుడు నేనెందుకు చెప్పాలి!" అంది సరస్వతి.

"నన్నడిగావా చెప్పడానికి?" అన్నాను.

"అడిగితేగానీ చెప్పవన్న మాట. పోనీ, అడిగిందైనా చెప్పావా?"

"ఏమడిగావు?"

"మొన్న అడిగానే—మరిచిపోయావా? మీ శ్రీమతి పేరడగలేదూ? నువ్వు చెప్పావా?" నిష్ఠురమాడింది సరస్వతి.

"నీకు చెప్పవలసిన అవసరం లేదు" అన్నాను.

"ఇదీ అంతే" అంది సరస్వతి.

"నిజం. మాటలు బాగా నేర్చావు. మీవారి ట్రీట్ మెంట్ బాగానే పనిచేసిందే నీమీద" అన్నాను.

సరస్వతి తల ఎగరేసి మౌనంగా నడక సాగించింది.

నేనే మళ్ళీ అడిగాను: "సరసూ! మీవారు నిన్ను బాగా ప్రేమిస్తారా?"

సరస్వతి తీక్ష్ణంగా నావేపు రెండు క్షణాలు చూసి — "అది అనవసరం" అంది. నా మాటలు నాకే అప్పజెప్పింది. గడుసు పిల్లే అనుకున్నాను. నిష్ఠురం ధ్వనిస్తూ అన్నాను:

"పదేళ్ళ తరవాత కలుసుకుంటే కష్టం, సుఖం మాట్లాడుకోవడం తప్పా? ఏమడిగినా 'నీకనవసరం, నీకనవసరం' అంటూంటే ఇంకెందుకు నేను రావడం? నేను వెళ్ళిపోతాను" అంటూ నడక ఆపి రోడ్డువార నిల్చున్నాను.

సరస్వతి చేతులు కట్టుకుని నిల్చుని నా ముఖంలోకి చూస్తూ— "ఏదీ, వెళ్ళు చూద్దాం" అంది సీరియస్ గా.


నవ్వు రాక తప్పలేదు నాకు. మళ్ళీ సరస్వతితో కలిసి అడుగులు వేస్తూ—"మాటల్లో నీతో పోటీ పడలేను" అన్నాను.

"అవును, పాపం. పసివాడివి" అంది సరస్వతి.

కొంత దూరం పోయాక మళ్ళీ సరస్వతే అడిగింది— "నువ్వంత సత్యవంతుడివే అయితే నేనొక్కటడుగుతాను చెప్పు. నువ్వూ, మీ శ్రీమతీ బాగా అనుకూలంగా ఉంటారా?"

"ఏం? ఎందుకు ఉండం?" అన్నాను నేను.

"అది కాదోయ్. ఆవిడకు మన విషయం తెలియదు గదా కొంపదీసి?" అంటూ భయం ప్రకటించింది.




"ఎందుకు తెలియదూ? ఆమె నా భార్య. నా ప్రాణం. ఆమె దగ్గర నాకు దాపరికా లేమున్నాయి? ఆమెకు తెలియని రహస్యమంటూ నా జీవితంలో లేదు" అన్నాను.

సరస్వతి ముఖం మ్లానమై పోయింది. కళ్ళలో బెదురు కనిపించింది. నేను నవ్వుతూ— "ఏమిటలా అయిపోయావ్?" అన్నాను.

సరస్వతి తేరుకొని — "అంటే... ఆమెకేమీ బాధ కలగలేదా? అన్నీ తెలిసికూడా సహించిందా? నన్ను నమ్మమంటావా?" అంది.

"నీ కంత నమ్మకం లేకుంటే మా దాంపత్యం నువ్వు స్వయంగా వచ్చిచూడవచ్చు—ఏం? ఇలా బెదిరిపోతున్నావ్? నీమాటలు వింటూంటే నాకేదో అనుమానంగా ఉంది. మన విషయం మీవారికి తెలిసిపోయిందా? ఆయనేమన్నా అనుకున్నాడా? మన పూర్వ స్నేహాన్ని సహించలేక పోయాడా? ఏం జరిగింది?" అన్నాను ఆందోళన పడుతూ.


సరస్వతి తనను తాను సంబాళించుకుంటూ—"అబ్బే. అదేం లేదు. అసలు మన విషయం ఆయనకు తెలియదు. ఎలా తెలుస్తుంది?" అంది.

"తెలిస్తే? ఆయన విశాల హృదయుడు కాదా? నీ స్నేహితుడైనా అనుమానించాడా? ఇప్పుడు నేనిలా నీవెంట రావడం ఆయన సహిస్తాడా? లేకుంటే చెప్పు. నేను వెళ్ళిపోతాను. నా మూలంగా నీజీవితంలో సుఖశాంతులు లోపించడం నేను భరించలేను. నువ్వెప్పుడూ సంతోషంగా ఉండాలనే నేను కోరుకునేది" అన్నాను నడక వేగం తగ్గించి.

సరస్వతి నామాటలకు నొచ్చుకుంటూ "అయామ్ సారీ, మూర్తీ! నీ మనసు నొప్పించాను. నువ్వనుకుంటున్నంత భయంకర పరిస్థితి ఏమీలేదు మా ఇంట్లో. అదసలు ఇల్లు కాదు. చల్లని లోకం" అంది.

"నమ్మమంటావా?" అన్నాను నేను.

"సర్టెన్లీ! నేను చెప్పినదాంట్లో లవలేశమైనా అతిశయోక్తిగాని, అబద్ధంగానీ లేవు" అంది




సరస్వతి.

నా హృదయం సంతృప్తి చెందింది.

అలా మాటల్లో ఎంత దూరం నడిచామో తెలియదు. కాళ్ళు లాగుతూ ఉండడం బట్టి చాలా దూరమే వచ్చి ఉంటామనిపించింది.

"ఇంకా ఎంతదూరమోయ్? దగ్గరే అన్నావు?" అన్నాను.

"ఏం? కాళ్ళులాగుతున్నయా? ఇంకెంతోదూరం లేదులే. ఇప్పుడు వచ్చినంత దూరమే. అంతే. పోనీ. కాసేపు అలా పార్కులో కూచుని పోదామా?" అంది సరస్వతి ఎదురుగా ఉన్న పార్కును చూపిస్తూ.

నా సమాధానం కోసం ఆగకుండా పార్కువేపు నడిచింది. అది ఎటూ కాని వేళ కావడంతో అక్కడ మనుషులు ఎక్కువ లేరు. ఒక్కడొకరూ, అక్కడొకరూ ఒక అయిదారు మంది కంటే ఎక్కువ లేరు.

పచ్చటి తివాసీ పరిచినట్టున్న పచ్చిక మీద కూర్చున్నాం. అంతా నిశ్శబ్దంగా వుంది. చెట్ల నీడ చల్లగా ఉంది. అంతకంటె చల్లగా గాలి వీస్తూ ఆహ్లాదకరంగా వుంది. ఎదురుగా సరస్వతి! ఓహ్! ఇదొక అపూర్వ దృశ్యం. నే నెన్నడూ వూహించనిది. ఎవరూ చూడనిది. చుట్టూ చూశాను. మనుషు లెవ్వరూ కనిపించటం లేదు. అంటే, మేంకూడా ఎవ్వరికీ కనిపించని ఏకాంత ప్రదేశమన్న మాట! సరస్వతి న న్నిక్కడకు ఎందుకు తీసుకు వచ్చినట్టు? ఆమె ఉద్దేశం ఏమిటి? అర్థంకాక సరస్వతి వేపు చూశాను. ఆమె అప్పటికే నన్ను చూస్తూంది. నేను చూడగానే నవ్వింది. నాలో నిద్రాణమై పోయిన ఏదో ఉత్సాహం పురకలు వేసింది. మనసు దేనికోసమో ఆరాటపడింది. సరస్వతి పెదవులు చిరునవ్వు చిందిస్తూ నన్ను ఆహ్వానిస్తున్నట్టున్నాయి. తమకంలో చూస్తూన్న ఆమె కళ్ళు నాలో కైపును రేకెత్తిస్తున్నాయి. చిరు గాలికి ఆమె ముంగురులు కదలాడుతూంటే నా హృదయంలో ఏదో సందడి మొదలయింది. పైట సన్న సన్నగా రెపరెప లాడుతూంది. ఆ పయ్యెద కింద పొంగులు కసిని రేకెత్తిస్తున్నాయి. ఆమె కూర్చున్న వయ్యారపు భంగిమ నా సహనానికి సవాల్‌గా వుంది. నా చూపులు ఆమె ముంగురుల మీదనుంచి తిన్నగా పాదాల వరకూ వెళ్ళింది. ఆ పాదాలకు—వేళ్ళకు—మట్టెలు... వెండి మట్టెలు కనిపించాయి నా కళ్ళకు. అంతే. నా లోని ఇంగితం గాడు బలంగా ఒక్క దెబ్బ వేశాడు తలమీద. నన్ను నేను తెలుసుకునే సరికి ఒళ్ళు చల్లబడి పోయింది. తప్పు చేసిన వాడిలా సిగ్గు పడ్డాను. మెల్లగా తలెత్తి సరస్వతి కళ్ళలోకి చూశాను. ఆమెలో మార్పేం లేదు. రెప్ప వాల్చకుండా చిరునవ్వుతో నా ముఖం లోకి గుచ్చి గుచ్చి చూస్తూంది.

"ఏమి టలా చూస్తావ్?" అన్నాను.

"ఎలా చూస్తున్నాను? నీ లాగా చూపులతో ఒళ్ళంతా తడిమి తడిమి చూడటం లేదుగా?" ఫకాలున నవ్వింది. సిగ్గుపడి తల వంచుకున్నాను.

"ఎలా ఉంది నన్ను చూస్తూంటే? ఏమని పిస్తూంది నీకు?" అంది మళ్ళీ సరస్వతి.

సరస్వతి ఎందుకో నన్ను కవ్విస్తున్నట్టు అనిపించింది. నా కక్కడ సరస్వతి మీద ఎంత కాంక్షగా ఉన్నా, ఆమె మాటలకు, చేష్టలకు కాస్త కోపమూ, జుగుప్సా కలగక తప్పలేదు. నేను పూర్వ ప్రియుడినే అయినా, ఇప్పుడు పరాయి మగవాడిని కదా! ఆమె మరొకని భార్య కోపం, అసహ్యం ప్రదర్శిస్తూ, అన్నాను: "నీకు సిగ్గు వెయ్యడం లేదూ?"

సరస్వతి ఆశ్చర్య పోతున్నట్టు ముఖం పెట్టి—"సిగ్గా? నాకా? నీ దగ్గరా? ఎందుకు?" అని కిలకిల నవ్వింది.

"ఛీ. ఫో" అన్నాను.

పొమ్మంటే మరింత దగ్గరకు జరిగింది. నాకూ లోపల ఎంత కోరికగా ఉన్నా, సరస్వతి ప్రవర్తన నా కేం నచ్చలేదు. దిగ్గున లేచి నిల్చున్నాను.

"నేను వెళ్ళిపోతాను" అన్నాను.

సరస్వతి నా వేపు నిశితంగా చూసి—"వెళతావా? ఏం? మాటి మాటికీ బెదిరిస్తున్నావే! వెళ్ళు చూద్దాం" అంది.

ఏం చేయాలో నాకు తోచలేదు. ఎందుకు వెళ్ళలేకపోతున్నానో నాకు తెలియటం లేదు. ఏ బంధమో, ఏ మంత్రమో నన్ను కట్టి పడవేస్తూంది. కదలకుండా చేస్తూంది.

"నాకు తెలుసు—నువ్వు వెళ్ళలేవు" అంది.

ఆ మాట కొట్టి పారేసే శక్తి నాకు లేదు.

"ఇంటికి వెళదాం రా" అన్నాను.

"ఏం? ఇక్కడ బాగా లేదా?" అంది సరస్వతి.

"వూహూ. ఎంత మాత్రం బాగాలేదు" అన్నాను.

"నా కేమో చాలా బాగుంది. నా సంతోషం కోసం ఏమైనా చేస్తా నన్నావుగా! ప్రపంచాన్ని జయించి నన్ను పట్టమహిషిని చెయ్యమని నిన్ను కోరటం లేదు కాని, మరి కాసేపు ఇక్కడ కూర్చో. చాలు" అని నా చెయ్యి పట్టి లాగింది.

"ఎందు కలా బెదురుతావు? నే నేం నిన్ను తినెయ్యనులే" అంటూ మళ్ళీ నాకు దగ్గరగా జరిగింది సరస్వతి.

సరస్వతి పచ్చిక మీద ఒరిగి ఎడమ చేతి మీద తల ఆన్చి పడుకుంది. అలా పడుకున్న సరస్వతిని చూడాలనిపించింది మళ్ళీ. ఆకాశం మీదినుంచి సరస్వతి మీదకు మళ్ళించాను చూపుల్ని. అబ్బ! ఆ శరీరంలో ఎన్ని ఒంపులు! ఎన్ని ఎత్తు పల్లాలు నే నింకా అజంతా శిల్పాల్ని గానీ, సాలార్‌జంగ్ మ్యూజియంలోని పాలరాతి విగ్రహాల్ని గానీ చూడక పోవడం నా అదృష్టమేనేమో! ఎందుకంటే, అవి ఎంతో అందంగా ఉంటాయని విన్నాను. సరస్వతి కంటేకూడా అందంగా ఉండే వూహూ...! సరస్వతి కంటె అందమైన దృశ్యాన్ని నేను చూడకూడదు. నా వూహాపథంలో, నా దృష్టిలో సరస్వతి మాత్రమే ఒక సుందర స్వప్నంగా నిలిచి పోవాలి.

(ముగింపు వచ్చే సంచికలో)